RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 166 పేజీలు - 08 బుధవారం 13 మే 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

- రెండోవిడతపై 21న కేబినేట్‌లో ఖరారు చేస్తాం
- స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ ఇళ్లు పంపిణీ
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



తొలి అక్షరం/హైదరాబాద్,మే12:జూన్ 2న ఆదిలాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలు కేబినెట్ ఖరారు చేస్తామని

మిగతా2లో...

## ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

● సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు ● ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే ● అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ ● లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు పెట్టండి ● కలెక్టర్లకు సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు



తొలి అక్షరం/హైదరాబాద్,మే12:ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని

మిగతా2లో...

## ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

● బ్రిటిష్ హయాంలో నరక కూపాలుగా జైళ్లు
● తానూ ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లి వచ్చా
● చంచల్‌గూడాలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభంలో గవర్నర్



తొలి అక్షరం/హైదరాబాద్,మే12: స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమాన వీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సి ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, ఫీల్ ది జైల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం జైల్లో గడిపిన వారు ఎలా ఉండేవారనే విషయం ఈ మ్యూజియంను చూస్తే తెలుస్తుందన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ మ్యూజియంలో ఉన్నది కేవలం ఇతిహాసానికి సంబంధించిన వస్తువులు కాదన్నారు. స్వాతంత్రానికి ముందు జైళ్లలో ఉన్నవారు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారో ఈ మ్యూజియం ద్వారా తెలుస్తుందని చెప్పారు. శిక్షల పేరుతో సంస్కారాన్ని,

మిగతా2లో...

## అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

● ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని హాజరు
● ఎన్‌డి ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు రాక






తొలి అక్షరం/గౌహతి,మే12:అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు.అస్సాంలో వరుసగా రెండోసారి సీఎం పదవిని చేపట్టిన తొలి భాజపా నేతగా హిమంత నిలిచారు. ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజీ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు.హిమంత బిశ్వ శర్మతో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా, చరణ్ బోరో,

మిగతా2లో...

## నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

### పేపర్ లీక్ వ్యవహారంతో ఎన్‌టిఎ నిర్ణయం

### సిబిఐ విచారణకు ఆదేశించినట్లు వెల్లడి




తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే12: జాతీయ అర్హత పరీక్ష నీట్ యూజీ-2026ను రద్దు చేసారు. పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి. ఈ నేపథ్యంలో జాతీయ పరీక్ష సంస్థ (ఎన్‌టీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న జరిగిన

మిగతా2లో...

## తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జెసిడి ప్రభాకర్

- డిప్యూటి స్పీకర్‌గా రవిశంకర్ ఎన్నిక



తొలి అక్షరం/చెన్నై,మే12: తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా టీవీకే ఎమ్మెల్యే జేసీడీ ప్రభాకర్ మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీవీకేకు చెందిన మరో ఎమ్మెల్యే రవిశంకర్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు ప్రోటెం స్పీకర్ ఎంవీ కరప్పయ్య తెలిపారు. తొలుత ప్రభాకర్ నామినేషన్‌ను ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ప్రతిపాదించారు. ఒకే నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా స్పీకర్ ఎన్నిక జరిగింది.

మిగతా2లో...

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

- మరింత బలపడే అవకాశం ఉందన్న వాతావరణశాఖ



తొలి అక్షరం/విశాఖపట్టణం,మే12: బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. రానున్న 48 గంటల్లో ఇది మరింత బలపడే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. కోస్తా జిల్లాల్లో వచ్చే ఐదు రోజుల పాటు వానలు పడే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. రాయలసీమ నుంచి తమిళనాడు, కర్ణాటక వరకు ద్రోణి విస్తరించి ఉందని అధికారులు చెప్పారు. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈరోజు ఉదయం 8:30 గంటల సమయానికి అదే ప్రాంతంలో కొనసాగుతోందని ఐఎండీ తెలిపింది. ఇది సముద్ర మట్టానికి సగటున 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకూ విస్తరించి ఉందని వెల్లడించింది. ఇది రాబోయే 48 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొంది. నైరుతి ప్రాంతం కాకుండా మిగిలిన బంగాళా ఖాతం, అండమాన్ సముద్రంలో వాతావరణం

మిగతా2లో...



## కృష్ణా జలాల వినియోగంపై చర్చ

- ఎపికి 10 , తెలంగాణకు 16 టీఎంసిల కేటాయింపు

తొలి అక్షరం/హైదరాబాద్,మే12: ఏపీ, తెలంగాణ తాగునీటి అవసరాల మేరకు కృష్ణా జలాలను వినియోగించు కోవాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ) సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్‌లో జరిగిన కేఆర్‌ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశంలో

మిగతా2లో...

## బిఆర్‌ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

- పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా దృష్టి



తొలి అక్షరం/గజ్వేల్,మే12 : బీఆర్‌ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఆరు గంటలుగా కొనసాగింది. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు ప్రక్రియ, పార్టీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం సహా పార్టీ బలోపేతం వంటి ముఖ్యమైన విషయాలపై కేసీఆర్ అధ్యక్షతన చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ

మిగతా2లో...

# అసోం సీఎంగా హిమంత బిశ్వశర్మ

(మొదటి పేజీ తరువాయి)

అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కొత్త టీమ్‌తో కలిసి పూర్తి అంకితభావంతో పటిష్టమైన, మరింత అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన అస్సాంను నిర్మిస్తామని శర్మ ప్రకటించారు. హిమంత బిశ్వ శర్మ తొలిసారి 2021లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం 126 స్థానాల్లో ఎన్డీయే 102 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 82 సీట్లు దక్కించుకోగా, భాగస్వామ్య పార్టీలైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ సారథ్యంలోని కూటమికి 19 సీట్లు వచ్చాయి. భాజపా ఒక్కటే 82 సీట్లు గెలుచుకోగా.. దాని కూటమి భాగస్వాములైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు దక్కించుకున్నాయి. దీంతో ఎన్డీఏ రాష్ట్రంలో వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి ముందు వేదిక వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తచ్చాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తనిఖీ చేయగా అతడి వద్ద తుటాలు లభ్యమయ్యాయి. వెంటనే అనుమానితుడిని బసిస్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టామన్నారు. హిమంత ప్రమాణస్వీకార కార్యక్రమానికి పీఎం మోదీ సహా పలువురు కీలక నేతలు హాజరైన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

# నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

(మొదటి పేజీ తరువాయి)

నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది. విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. కొత్త పరీక్ష కోసం విద్యార్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, పరీక్ష ఫీజు చెల్లించనక్కర్లేదని తెలిపింది. పరీక్ష తేదీలను నిర్ణయించిన తర్వాత మళ్లీ అడ్మిట్ కార్డులు విడుదల చేస్తామని పేర్కొంది. ఇక, ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్‌టీఏ తెలిపింది. ఈనెల 3న జరిగిన నీట్ పరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో వచ్చిన సుమారు 120కి పైగా ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీసు పేపరును గుర్తించినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సాల్ వెల్లడించారు. ఈ మెటీరియల్ రాజస్థాన్‌లోని సికార్‌లో పరీక్షకు 42 గంటల ముందు వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చినట్లు గుర్తించారు. ఇందులోని సమాచారం.. నీట్ ప్రశ్నపత్రంలోని 600 మార్కుల ప్రశ్నలతో పోలి ఉండటం గమనార్హం. కొన్ని ప్రశ్నల్లోని జవాబుల క్రమం కూడా అచ్చం ఒకేలా ఉండడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఆ ప్రాక్టీసు పేపరు కేరళలోని ఓ వైద్య కళాశాలలో చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థికి చెందినదిగా దర్యాప్తులో వెల్లడైంది. ఆ వ్యక్తి ఈనెల 1న సికార్‌లోని తన స్నేహితుడికి ఈ మెటీరియల్ ఇచ్చాడని.. ఆ తర్వాత అది పీజీ వసతిగృహాలు, కోచింగ్ నెట్‌వర్క్‌లు, కెరీర్ కౌన్సిలర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు చేరిందని అధికారులు తెలిపారు. ఆ మెటీరియల్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన 300కు పైగా చేతిరాత ప్రశ్నలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని విద్యార్థులకు రూ.20వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించారని, కొందరు అభ్యర్థుల నుంచి ముందుగానే రూ.30 వేలకు పైగా వసూలుచేశారని గుర్తించామని రాజస్థాన్ పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. మంగళవారం.. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని.. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని అన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందే అని.. ప్రతి అధికారి జవాబుదారీ తనంతో వ్యవహరించాల్సిందే అని తేల్చిచెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలుండాలని తెలిపారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు పోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమామీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని రేవంత్ తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని సూచించారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాల సమయంలో నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

# ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

(మొదటి పేజీ తరువాయి)

శరీరాన్ని, మనస్తత్వాన్ని విరగ్గొట్టే ప్రయత్నం చేశారని బ్రిటిష్ పాలనలో సాగిన అకృత్యాలను ఆయన వివరించారు.మన కోసం మన పూర్వీకులు పడ్డ కష్టాన్ని తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రజలకు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో తాను పలుమార్లు జైలుకు వెళ్లానన్నారు. ఎమర్జె÷న్సీ సమయంలో 21 రోజులు తాను జైల్లో ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పుడే జైలు ఎలా ఉంటుందో తనకు తెలిసిందని వివరించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో జైళ్ల శాఖ మంత్రిగా తాను పని చేశానని తెలంగాణ గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జైళ్లలో తాను పలు సంస్కరణలు తీసుకొచ్చానని తెలిపారు. ఈ సంస్కరణలతో ఖైదీలు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ రోజు మ్యూజియంలో చూసిన దృశ్యాలతో.. మళ్లీ ఆనాటి జ్ఞాపకాలు తనకు గుర్తుకు వచ్చాయన్నారు. ఖైదీలలో ప్రతి ఒక్కరూ క్రిమినల్స్ కాదని.. పరిస్థితులు వారిని ఆ సమయంలో నిందితులుగా మార్చాయని వివరించారు. ఖైదీలలో మార్పు తీసుకురావడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జైలు అధికారులకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. మరోసారి తప్పుచేసే ఆలోచన రాకుండా ఖైదీల్లో పరివర్తన తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు. సాధారణ ప్రజల కోసం చంచల్‌గూడ జైలు అధికారులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. జైలు ఆవరణలో 'జైల్ మ్యూజియం', 'ఫీల్ ది జైల్' పేరుతో ప్రత్యేక బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభించారు. ఇప్పటికే గోవా, కోల్‌కతా వంటి ప్రాంతాల్లో జైలు మ్యూజియాలు ఉన్నాయి. తాజాగా హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు కూడా ఈ జాబితాలో చేరింది. జైల్ మ్యూజియంలో జైలు చరిత్ర, ఉపయోగించిన పాత వస్తువులు, ఖైదీల జీవితం, శిక్షల విధానాలు వంటి అంశాలను ప్రదర్శించనున్నారు. ఇది విద్యార్థులు, పర్యాటకులు, సాధారణ ప్రజలకు జైలు వ్యవస్థ గురించి అవగాహన కల్పించడానికి ఉపయోగపడనుంది. 'ఫీల్ ది జైల్' బ్యారక్ ద్వారా సాధారణ ప్రజలు ఒకరోజు జైలు జీవితాన్ని అనుభవించేలా జైలు అధికారులు అవకాశం కల్పించారు. ఫీజు చెల్లించి రిజర్వేషన్ చేసుకున్నవారు జైలు రూల్స్ ప్రకారం ఒక రోజు బ్యారక్‌లో ఉండి, జైలు ఆహారం, రొటీన్ కార్యకలాపాలు, శిక్షల వాతావరణాన్ని అనుభవించవచ్చు. ఇది జైలు జీవితం ఎంత కష్టమో అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని అధికారులు తెలిపారు.

# సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్యసేవల ట్రయల్ రన్

**స్వయంగా పరిశీలించిన మంత్రి దామోదర**

**జూన్‌లో ప్రారంభిస్తామని వెల్లడి**



**తొలి అక్షరం/హైదరాబాద్,మే12:** సనత్‌నగర్ టిమ్స్‌లో జరుగుతున్న వైద్య సేవల ట్రయల్ రన్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. హాస్పిటల్ బ్లాకులన్నీ మంత్రి కలియ తిరిగారు. ఓపీ రిజిస్ట్రేషన్, ఐపీ వార్డులు, ఎమర్జెన్సీ డిపార్ట్ మెంట్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ల్యాబులు, మెకనైజ్డ్ ల్యాండ్రీ, కిచెన్ తదితర అన్ని డిపార్ట్‌మెంట్లను మంత్రి పరిశీలించారు. పెండింగ్ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటల్‌కు నీళ్లు, పవర్ సప్లైలో ఎలాంటి ఆటంకం ఉండకూడదని, 24 గంటల సరఫరా ఉండాలని మంత్రి సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో రాజీ ఉండకూడదని, అన్ని ఫ్లోర్లలో మరోసారి పూర్తిస్థాయి పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. రిసెప్షన్ ఏరియా, హెల్ప్ డెస్క్, ఓపీ కౌంటర్లు, వెయిటింగ్ హాల్, ఓపీ కన్సల్టేషన్ రూమ్స్, డయాగ్నస్టిక్స్, ఇన్ పేషెంట్ వార్డులు, ఫార్మసీ తదితర ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి.. రిజిస్ట్రేషన్ కౌంటర్స్, ఫార్మసీ కౌంటర్స్ పెంచాలని మంత్రి సూచించారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ఎక్స్ రే, ఆల్ట్రాసౌండ్ తదితర యంత్రాలను పరిశీలించిన మంత్రి.. అడ్వాన్స్డ్ టెక్నాలజీతో అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ యంత్రాలు పూర్తిస్థాయిలో పేషెంట్లకు ఉపయోగపడాలని, ఇందుకు అవసరమైన డాక్టర్లు, ఇతర సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రారంభం నాటికి అన్ని సౌకర్యాలతో హాస్పిటల్‌ను సిద్ధం చేయాలని, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. జూన్‌లో సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభిస్తామని అన్నారు. ఇక్కడ సక్సెస్‌ఫుల్‌గా వైద్య సేవల ట్రయల్ రన్ జరుగుతోంది.కొన్ని ఫినిషింగ్ వర్క్స్ జరుగుతున్నాయి. ఆ పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించామన్నారు. ఇది వెయ్యి బెడ్ల హాస్పిటల్, ఇందులో 300 ఎమర్జెన్సీ బెడ్లు ఉంటాయి. అత్యవసర పరిస్థితుల్లో బాధితుల ప్రాణాలు నిలిపే గొప్ప హాస్పిటల్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నాం. గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలు, ఆర్గాన్ ట్రాన్స్‌ప÷-లాంటేషన్ సర్జరీలకు ఈ హాస్పిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఉంటుందని వివరించారు. ఇక్కడే అద్భుతమైన రీసెర్చ్ సెంటర్ అందుబాటులోకి తీసుకొస్తాం అని దామోదర అన్నారు.

# తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జెసిడి ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ప్రోటెం స్పీకర్‌గా తన పాత్ర ముగిసినట్టు కరుప్పయ్య ప్రకటించారు. ఆ వెంటనే సభాసాంప్రదాయం ప్రకారం స్పీకర్ ప్రభాకర్‌ను ఆయన చైర్ వరకూ సభానేత కేఏ సెంగోట్టియన్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ తోడ్కొని వెళ్లారు. ఆయనకు అభినందనలు తెలిపారు. స్పీకర్‌గా ప్రభాకర్ బాధ్యతలు చేపట్టిన వెంటనే డిప్యూటీ స్పీకర్ ఎన్నికను చేపట్టారు. డిప్యూటీ స్పీకర్ పదవికి తురైయూర్ టీవీకే ఎమ్మెల్యే ఎం.రవిశంకర్ ఒక్కరే నామినేషన్ వేశారని, దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైందని ప్రభాకర్ ప్రకటించారు. రవిశంకర్ నామినేషన్‌ను సెంగోట్టియన్ ప్రతిపాదించారు.

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

సాధారణంగా ఉంటుందని చెప్పింది. ఈ వారం చివరి నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లోని కొన్ని ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాల ప్రవేశానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయని ఐఎండీ తెలిపింది. ఓ ప్రకటన జారీ చేసింది.

# కృష్ణా జలాల వినియోగంపై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ఇరు రాష్ట్రాల ఈఎన్‌సీలు, ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీల వినియోగానికి కేఆర్‌ఎంబీ అనుమతించింది. తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి 6 టీఎంసీల వినియోగానికి అంగీకారం తెలిపింది. ఏపీ ఇప్పటికే ఎక్కువ నీరు వాడుకుందని సమావేశంలో తెలంగాణ అధికారులు కేఆర్‌ఎంబీ దృష్టికి తీసుకెళ్లారు.

# బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభా పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు. అలాగే అసెంబ్లీ డిప్యూటీ ఎలోర్ లీడర్లు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసన మండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఉన్న గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల రద్దుపైనా సుదీర్ఘ చర్చ కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ కమిటీల స్థానంలో కొత్త కమిటీలను ఎన్నుకోవాలని కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం. కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, జీహెచ్‌ఎంసీ ఎన్నికలపైనా నేతలతో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల తెలంగాణ పర్యటనపైనా కేసీఆర్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. బండి సంజయ్ కుమారుడి కేసు వ్యవహారం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశం గురించి కేసీఆర్‌కు బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ వివరించినట్లు సమాచారం. కొత్తగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపైనా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించారు. అలాగే ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బలంగా పోరాటాలు చేయాలని నేతలను కేసీఆర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పార్టీ బలోపేతం, కొత్త కమిటీల నియామకంపై దృష్టి సారించారు.

# భగీరథకు సిట్ నోటీసులు

**● నేడు విచారణకు రావాలని ఆదేశం**



**తొలి అక్షరం/హైదరాబాద్,మే12:** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం భగీరథ్‌కు నోటీసులు జారీ చేసింది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు హాజ రు కావాలని సిట్ అధికారులు ఆదేశించారు. సిట్ అధికారులు బుధవారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌ను విచారించనున్నారు. ఈ కేసుకు సంబంధించిన పలు అంశాలపై ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు సమాచారం. బాధితురాలి స్టేట్‌మెంట్ నమోదు చేసిన అనంతరం పోలీసులు ఈ కేసులోని సెక్షన్లను మార్చారు. గతంలో నమోదు చేసిన పోక్సో యాక్ట్ సెక్షన్లను సవరించారు.

# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో పొంగులేటి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నెల 21న జరిగే కేబినెట్ సమావేశంలో విధివిధానాలు ఖరారు అయ్యాయని, ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామని, క్యూర్ పరిధిలో 5 నుంచి 8 కి.మీ. పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు కేటాస్తామని, ఈ నెల చివరిలోగా హైదరాబాద్ లో ఇళ్ల స్థలాలు కలిగిన వారికి ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. నియోజక వర్గం యూనిట్ గా స్థలాలు గుర్తించామని, అంగుళం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనా సహించేది లేదని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

# తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో ఘోర బస్సు రోడ్డు ప్రమాదం.. ఐదుగురు మృతి




**తొలి అక్షరం/బీదర్, మే12 :** తెలంగాణ-కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బీదర్-జహీరాబాద్ రోడ్డుపై అదుపుతప్పిన కర్ణాటక ఆర్టీసీ బస్సు.. బైక్ ను ఢీకొట్టి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఐదుగురు ప్రయాణికులు.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు.. సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని బీదర్ ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారిలో ఇద్దరు సంగారెడ్డి జిల్లా నాల్కల్ కు చెందిన వారిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఆర్టీసీ బస్సు.. బీదర్ నుండి హైదరాబాద్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తరతరాల అనుబంధం..
# ఒకే చోట ఆత్మీయ సంగమం

- అనుబంధాల వేడుక.. ఆత్మీయతల పండుగ
- వైభవంగా కిరణ్మయి-విలాస్ రావుల వివాహ వార్షికోత్సవం
- పెద్దల దీవెనలు..ఆత్మీయుల శుభాకాంక్షలు
- మురిసిపోయిన మునిమనవలు..విరిసిన నవ్వులు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే12:** నిజమైన సంపద అంటే పేర్చుకున్న ఆస్తులు కాదు.. పెంచుకున్న అనుబంధాలని నిరూపించింది ఆ వేడుక. ఒకరికొకరు తోడై,నీడై సాగిన సుదీర్ఘ ప్రయాణంలో మరో మధుర ఘట్టాన్ని ఆవిష్కరించారు కిరణ్మయి,వి. విలాస్ రావు(మాజీ జాయింట్ డైరెక్టర్, ఎపిఎల్ఐజీ)



దంపతులు.వీరి వివాహ వార్షికోత్సవ వేడుక కుటుంబ సభ్యులు,ఆత్మీయుల సమక్షంలో ఎంతో సాదరంగా కన్నులపండువగా నిర్వహించబడింది.

**పెద్దల దీవెనలు..ఆత్మీయుల శుభాకాంక్షలు:**

ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు డా.జితేందర్ రావు తనుగుల దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.నేటి తరం దంపతులకు వీరి జీవన పయనం ఒక ఆదర్శం. ఇలాగే ఆయురారోగ్యాలతో నిరంతర ఆనందంతో మరెన్నో వార్షికోత్సవాలు జరుపుకోవాలి అని ఆయన ఆకాంక్షించారు. దంపతులకు వారి మాతృమూర్తులు రేవతి తనుగుల,ఇందుమతి నిండు మనసుతో ఆశీస్సులు అందించారు.మాతృహృదయాల ఆశీర్వచనం ఈ వేడుకకు ఒక ఆధ్యాత్మిక శోభను చేకూర్చింది.

**మురిసిపోయిన మునిమనవలు.. విరిసిన నవ్వులు:**

కుటుంబ బంధాల కలయికకు ఈ వేడుక ఒక వేదికైంది. కిరణ్మయి-విలాస్ రావుల కుమార్తెలు, అల్లుళ్లు, మనవలు,మనవరాళ్లు ఈ సంబరాల్లో పాలుపంచుకుని సందడి చేశారు.కేక్ కటింగ్ సమయం నుంచి ముచ్చట్ల వరకు ప్రతి నిమిషం ఆత్మీయ అనుబంధాల మాధుర్యాన్ని ప్రతిబింబించింది. చిన్నపెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఆనందాన్ని పంచుకోవడంతో ఈ వివాహ వార్షికోత్సవం కేవలం ఒక వేడుకలా కాకుండా తరతరాల అనుబంధాన్ని చాటిచెప్పిన ఆత్మీయ సమ్మేళనంగా అందరి మదిలో చిరస్మరణీయంగా నిలిచిపోయింది.

# మక్కల కొనుగోలు వేగవంతం చేస్తాం: తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే12:** రైతులు పండించిన మొక్కజొన్న పంటను వేగవంతంగా కొనుగోలు చేస్తున్నామని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని తొర్రూరు పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు భరోసా ఇచ్చారు.మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి, కొనుగోలు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ:వారంలో పూర్తి కొనుగోళ్లు: తొర్రూరు, సోమారం, పెద్దవంగర కొనుగోలు కేంద్రాల్లో ప్రస్తుతం నిల్వ ఉన్న మొక్కజొన్నలన్నింటినీ వారం రోజుల్లోపు పూర్తిగా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.రైతులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రతి గింజను ప్రభుత్వం తరపున కొనుగోలు చేసే బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో, డైరెక్టర్లు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం అందించాలి

- గోపా మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే12:** తాటి చెట్టు పైనుండి కిందపడి గాయాలపాలయ్యే గీతా కార్మికులకు ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం అందించాలని గోపా మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు.సన్నూరు గ్రామానికి గీతా కార్మికుడు తాండాల సుధాకర్ గౌడ్ తాటిచెట్టు పైనుండి పడి తీవ్ర గాయాల పాలై తొర్రూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం గౌడ సంఘాల నాయకులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.గీతా కార్మికునికి కాలు మడిమ, ఛాతి ఎముకలు విరిగి ఇబ్బంది పడుతున్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా కుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ....గీతా కార్మికులు ప్రాణాపాయ స్థితిలో తాటి చెట్ల నుండి కల్లు తీస్తున్నారని, అనేకమంది చెట్టు ఎక్కే క్రమంలో కింద పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజానికి ఆరోగ్యకరమైన కల్లు, నీరాను అందించే గీతా కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. ఆసుపత్రుల పాలయ్యే గీతా కార్మికులు ఖరీదైన వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఆరోగ్య శ్రీ కింద అన్ని రకాల చికిత్సలు పూర్తిగా ఉచితంగా చేయాలని కోరారు.ఈ పరామర్శలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండి వీరేందర్ గౌడ్,నాయకులు సురేష్ గౌడ్, కమలాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వద్దు.. కలెక్టర్‌కు ఝాన్సీ రెడ్డి విజ్ఞప్తి

- రైతుల ఖాతాల్లో వెంటనే నగదు జమ చేయాలి
- గన్ని సంచులు, లారీల కొరత తీర్చాలని వినతి
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ను కలిసిన కాంగ్రెస్ ప్రతినిధుల బృందం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే12:** జిల్లాలో వరి, మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబాద్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ స్నేహ శబరీష్‌ను తొర్రూరు, పెద్దవంగర మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్



నాయకులతో కలిసి ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు.తొర్రూరు, పెద్దవంగర మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఝాన్సీ రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచుల కొరతను తీర్చాలని, ధాన్యం తరలింపుకు సరిపడా లారీలను అందుబాటులోకి తేవాలని కోరారు.పంట అమ్ముకున్న రైతులకు వారం రోజుల్లోపే వారి ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని విజ్ఞప్తి చేశారు.వినతిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్.. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, అధికారులతో సమన్వయం చేసుకుని ప్రక్రియను వేగవంతం చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్ ముద్దసాని సురేష్, పింగిలి ఉష, మేకల కుమార్ , పలువురు మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాల్లో భాగంగా యోగ పై అవగాహన కార్యక్రమం



**తొలి అక్షరం/రామన్నపేట మే 12:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండవ రోజు విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు విద్యార్థులకు యోగ పట్ల అవగాహన కలిగించడమే కాకుండా డిగ్రీ తర్వాత పోటీ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలో అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ యోగ ఆరోగ్యాన్ని ఎంతో మెరుగుపరుస్తుందని,జీవన విధానంలో యోగాను కూడా ఒక భాగంగా చేసుకున్నప్పుడే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. పీజీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఆ పరీక్షల పట్ల కళాశాల అధ్యాపకులు డాక్టర్ జె. చిన్నబాబు, డాక్టర్ జి. సునీత అవగాహన కలిగించారు. కార్యక్రమ ఇన్చార్జి, వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ ఎం. రవీందర్ రావు విద్యార్థులకు, అధ్యాపకులకు యోగాసనముల పట్ల అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ సభ్యులు యం. అనిత, టి.శ్రీనివాస్, పరిపాలనాధికారి జి. కరుణాకర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ రత్న మంజుల, డాక్టర్ లక్ష్మీ నీలిమ, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ సిహెచ్. వెంకట్ గౌడ్, డాక్టర్ డి. కిషన్, డాక్టర్ రాచమళ్ళ శ్రీను, ఎస్. బాలరాజు,జె.నరేశ్ ఎ..ఆంజనేయులు, రాధికతో పాటు కార్యాలయ సిబ్బంది కరుణాకర్ రెడ్డి, ఫయాజ్, షరీఫ్, శ్రీదేవి, రాంబాబు, కిరణ్, నవీన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తొర్రూర్ పాటిమీద అంజన్న ఆలయంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే12:** తొర్రూర్ పట్టణంలోని పాటిమీద వెలసిన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా జరిగాయి.ఆలయ పూజారి రేణిగుంట్ల శివప్రసాద్ శర్మ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు.తెల్లవారుజామున 5 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభించి,ఉదయం 8:30 గంటలకు స్వామివారికి వివిధ రకాల ఫల రసాలు, పంచామృతాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు.మూలవిరాట్ స్వామివారికి అష్టోత్తర శత పుష్పార్చన, పత్రార్చనలు జరిగాయి. స్వామివారిని వడమాల మరియు గజమాలలతో నేత్రపర్వంగా అలంకరించారు.చతుర్వేద పారాయణం, హనుమాన్





చాలీసా మరియు రామకీర్తనలతో ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. అనంతరం మహా నివేదన, తాంబూలం, నీరాజన మంత్రపుష్పాలను సమర్పించారు.ఈ సందర్భంగా భారీ సంఖ్యలో హనుమాన్ మాలధారులు ఇరుముడి కట్టుకొని, జై శ్రీరామ్ నినాదాల మధ్య కొండగట్టు యాత్రకు బయలుదేరారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది.మధ్యాహ్నం 12 గంటలకు దాతలు చిదిరాల నవీన్ కుమార్ - గీత దంపతుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. అలాగే ఎండ తీవ్రత దృష్ట్యా లయన్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భక్తమండలి సభ్యులు కల్లూరి నాగేంద్రచారి, దార నాగ శివ ప్రసాద్, బోనగిరి శంకర్, కౌన్సిలర్ కర్నే నాగరాజు, కల్లూరి ప్రకాష్, దేవరకొండ కృష్ణ ప్రసాద్, ఆమంచి దయాకర్, కాంటేకర్ నరేందర్, కల్లూరి రాధాకృష్ణ, దొడ్డ రఘు, జలగం రవి, అబ్బనపురి పూర్ణాచారి, వోమ సునీల్, రాజ్ కుమార్, సోమయాచారి, పెయింటర్ రవి, అశోక్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ రెడ్డి తర్వాత వడ్డెరలకు న్యాయం చేసింది రేవంత్ రెడ్డి మాత్రమే...

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు: ఆలకుంట్ల రాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అఖిలభారత వడ్డెర సంఘం రాష్ట్ర సెక్రటరీ**



**తొలి అక్షరం/రామన్నపేట మే 12:** వైయస్సార్ ఆయం లోనే వడ్డెరలకు న్యాయం జరిగిందని ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రమే వడ్డరులకు సమచిత స్థానం కల్పిస్తూ వారిని గుర్తిస్తూ రాష్ట్ర వడ్డెర కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా గుంజ రేణుక నారాయణను ఎంపిక చేయడం చాలా గొప్ప విషయమని అఖిలభారత వడ్డెర సంఘం రాష్ట్ర సెక్రటరీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆలకుంట్ల రాజు పత్రికా ప్రకటనలో తెలిపినారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం వడ్డరులకు న్యాయం చేయించని టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంజ రేణుక నారాయణ ఎంపికను వ్యతిరేకించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని ఇలాంటి పనికిమాలిన మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని తెలిపినారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వడ్డెరల యొక్క అభివృద్ధిని కోరుకుంటున్నాడు. వడ్డరులకు రాజశేఖర్ రెడ్డి తర్వాత ఒక కార్పొరేషన్ పదవి ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యం అయింది అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి మహేష్ కుమార్ గౌడ్ కి నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం కిఅఖిల భారత వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మంజల్కర్ కి అఖిలభారత వడ్డెర సంఘం తరపున రాష్ట్ర కార్యదర్శి ఆలకుంట్ల రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

# నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌కి చైర్మన్‌ని నియమించాలి

**కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి**

**చెన్నారం మల్లేష్ క్షౌర వృత్తిదారుల సంఘంలిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**తొలి అక్షరం/రామన్నపేట మే 12:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామంలో క్షౌర వృత్తిదారుల సమస్యలపై నిర్వహించిన గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం వేముల దయాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్షౌర వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్ పాల్గొని వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన మేమూ ఎంతో మాకు అంత వాటా కేటాయించి వెంటనే నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ తో పాటు జిల్లాకో డైరెక్టర్ ని నియమిస్తూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఇచ్చిన హామీల అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని అలాగే రాష్ట్రంలో





నాయి బ్రాహ్మణ , వృతి దారుల పట్ల సామజిక కుల వివక్ష తో దాడులు జరుగకుండా వృత్తి రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వృత్తిదారులు కేవలం కేశాలంకరణ కే పరిమితం కాకుండా సమాజంలో మంగళ వాయిద్యాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో కీలకపాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు.అలాగే ఆధునిక పరికరాలపై అవగాహన మరియు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు . ఇలా రకాలుగా ఇబ్బంది పడుతున్న పలు సమస్యలపై నిరంతరం పోరాట కార్యక్రమాలు రూపొందిస్తూ ముందుకు సాగుతున్నమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్షౌర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల సైదులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు చెన్నారపు సత్తయ్య గ్రామ నాయకులు వేముల దుర్గయ్య , రాము , నరేష్ , మచ్చ గిరి , అనిల్ , వెంకన్న పాల్గొన్నారు.

# భూపతి రామయ్యకు నివాళ్ళు అర్పించిన సిపిఐ చిగుళ్ల లింగం



**తొలి అక్షరం/రామన్నపేట మే 12:** ప్రజా అక్షరం దిన పత్రిక ఎడిటర్ సీనియర్ జర్నలిస్టు భూపతి శ్రీనివాస్ తండ్రి గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు భూపతి రామయ్య (98) ఇటీవల తీవ్ర అస్వస్థతతో మరణించిన నేపథ్యంలో మంగళవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం బూరుగుపల్లి గ్రామంలో భూపతి రామయ్య చిత్ర పటానికి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిగుళ్ల లింగం మాట్లాడుతూ రామయ్య జీవించి ఉన్నంతకాలం నీతి, నైతికతతో విలువలతో కూడిన జీవనం గడిపారన్నారు. నివాళులర్పించిన వారిలో కుటుంబ సభ్యులు ఇప్పల రమేష్, క్రైస్తవ మత పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్





**తొలి అక్షరం/రామన్నపేట మే 12:** రామన్నపేట మండలం లిదుబ్బాక గ్రామంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు లిశ్రీలిశ్రీ సురమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి లిఆలయ అభివృద్ధి కి 10,116/-(పదివేల నూట పదహారు రూపాయలు ) విరాళం సమర్పించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో దుబ్బాక గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండాల నర్సింహా గౌడ్,మాజీ సర్పంచ్ గుండాల నర్సింహ, గుండాల సతీష్,మాజీ సర్పంచ్ గట్టు యాదయ్య, శెట్టి శేఖర్, బత్తుల రమేష్, బి ఎన్ గౌడ్, గట్టు శ్రీనివాస్, గట్టు బాలు,గుండాల కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బోగారం గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**తొలి అక్షరం/రామన్నపేట మే 12:**రామన్నపేట మండలం బోగారంలిహనుమాన్ లిగుడిలోలిభక్తుల లిహోమంలిపూజ అభిషేకంలికార్యక్రమం నిర్వహించడం జరిగింది లికార్యక్రమంలిఅనంతరం అన్నప్రసాద లివితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నప్రసాద విసరణ దాతలికోడి పాండునాథ్ వర్షిని లిదంపతులు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భక్తులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందిలికార్యక్రమంలో భక్తులు లిఆంజనేయస్వామి దేవాలయం శాశ్వత చైర్మన్ జెల్ల లిమార్కండేయ మాజీ సర్పంచ్ రాపోలు శివరంజని మాజీ ఉపసర్పంచ జె ల్ల శ్రీనివాస్ కందగట్ల నరసింహ కందగట్ల శ్రీనివాసులు కూనూరు శ్రీనివాస్ గౌడ్ గందూరి వెంకటేశ్వర్లు అంతటి మల్లేష్ గౌడ్ జెల్ల మల్లేశం రచ్చ ఆనంద్ జె ల్ల రఘు రాములు శానకొండ గోపాలు పబ్బు ధనంజయ గౌడ్ రేవతి కృష్ణ రచ్చ మోహన్ రాపోలు అశోక్ రాపోలు అరవిందు కనుక రాము కూనూరు వెంకటేష్ బొడ్డుపల్లి నవీను నాయిని మల్లేశం మేడి కృష్ణ డ్రైవర్ బడుగు శివ బొడ్డుపల్లి రాజు జెల్ల సుధీర్ బద్దుల మల్లేష్ కడారి శ్రీనివాస్ జెల్ల అరుణ్ కుమార్ వనం వెంకటేష్ దేవాలయం ప్రధాన అర్చకులు నిత్యానందం పంతులు దేవాలయ సిబ్బంది మేడి శంకరయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

# షాద్ నగర్‌లో కుల మత భేదాలు మరచి స్నేహ బంధాలు చాటుకున్న శ్రవణ్ గౌడ్, మధుచారి



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 12:** "ఆత్మీయత గల స్నేహానికి కులం, మతం, డబ్బు, హోదా లేదు!" ఈ సత్యాన్ని రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంలోని స్నేహితులు అద్భుతంగా చాటుకున్నారు. చిన్న వయసు నుంచి కలిసి పెరిగిన మంచి మనసులు "మా సోదరుడు మనమందరం ఒకటే" అనే నినాదంతో ఆత్మీయ మిత్రుడు శ్రవణ్ గౌడ్ జర్నలిస్ట్‌కి అభిమాన మిత్రుడు మధుచారితో స్నేహ బంధాలను గుర్తుచేశారు.స్నేహ బృందం శుభాకాంక్షలతో మంగళవారం సందర్భంగా కలిసి స్నేహితుల విలువలను ప్రదర్శించారు. జీవితంలో స్నేహం దేవుడి గొప్ప వరమని, కష్టసుఖాల్లో తోడుగా నిలిచే నిజమైన స్నేహితుల విలువను తెలిపే తెలుగు సంప్రదాయ వాక్యాలను పంచుకున్నారు.సంతోషంలో తోడుండే వాళ్ళు చాలామంది ఉంటారు, కానీ కష్టంలో తోడుండే వాడే నిజమైన స్నేహితుడు."కులం, మతం, పేద, ధనిక అనే భేదాలు చూడనిది 'స్నేహం' ఒక్కటే స్నేహ బృందంలో మధుసూదన్ చారి, ఖలీమ్ భాయ్, పాషా బాయ్, మలేష్ ముదిరాజ్, భాస్కర్, రామాంజనేయులు యాదవ్, నాగేష్ ముదిరాజ్, విటల్ ముదిరాజ్, సునీల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. "స్నేహబంధం జై!" అనే నినాదంతో షాద్నగర్‌లో స్నేహ దూరాలు మనసులకు దగ్గర అయ్యారు.

# విద్యార్థులు స్వీయ రక్షణ, శారీరక దారుద్యం కోసం కరాటే నేర్చుకోవాలి

**సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం**

**మునిపంపులలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం**

**ఆధ్వర్యంలో కరాటే శిక్షణ కేంద్రం ప్రారంభం**





**తొలి అక్షరం/రామన్నపేట మే 12:** మునిపంపుల గ్రామంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో భాగంగా ఉచిత కరాటే శిక్షణ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం ప్రారంభించారు. మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. కరాటే వంటి యుద్ధకళలు విద్యార్థుల్లో ధైర్యాన్ని పెంచడమే కాకుండా స్వీయ రక్షణకు కూడా ఉపయోగపడతాయని తెలిపారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచితంగా శిక్షణలు అందించడం జరుగుతు ఒదని అన్నారు.వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు క్రీడలు, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. భవిష్యత్తులో కూడా గ్రామంలో విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలకు గ్రామ పంచాయతీ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ రాచకొండ రాజు,నాయకులు తాళ్ళపల్లి జితేందర్,గంటెపాక శివ కుమార్,తొలుపునూరి చంద్ర శేఖర్,బూడిద బిక్షం, జంపాల ఉమాపతి, ఆకుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరేణి పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం..

**• పాఠశాలకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు..**



**తొలి అక్షరం/రామన్నపేట మే 12 :** రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిల్లా మధురవేణి సురేష్ పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు , ఊరుకు మంచి పేరు తీసుకురావాలని వారి ప్రోత్సాహకరంగా 5000/- రూపాయలు అందజేస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు పాల్గొని మాట్లాడుతూ విద్య పట్ల క్రమశిక్షణతో శ్రద్ధ వహించి మంచి పౌరులుగా విలువలు కాపాడుతూ వివిధ రంగాలలో ఉద్యోగాలు సాధించుటలో కృషి చేయాలని కోరారు.పదో తరగతి విద్యార్థులు మంచిగా పరీక్షలు రాయాలని ఆకాంక్షిస్తూ పాఠశాల ఉపాధ్యాయులు రాజన్ బాబు పరీక్షకు కావలసిన సామాగ్రిలను అందజేశారు.మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి 10000/- రెండో బహుమతి 5000/- రూపాయలు ఇవ్వడం జరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి ప్రకటించారు. అలాగే 10వ తరగతి విద్యార్థులు పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు మరియు అంకిరెడ్డి పరుశురాం మిరియాల రామకృష్ణ కలిసి రెండు సీలింగ్ ఫ్యాన్ లను అందజేశారు.గత జ్ఞాపకాలను నెమరు వేస్తూ విద్యార్థుల ఆట,పాట కార్యక్రమాలతో సభికులను అలరింపజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నడిగోటి పాండు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉపేందర్ జీ, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఉమా శంకర్ ,ఏ ఏ పీసీ చైర్మన్ చిల్లా ప్రభావతి గ్రామ పెద్దలు పిట్ట రాంరెడ్డి , మదూరి సోమేశ్వరరావు , ఉపాధ్యాయులు భద్రయ్య , శ్రీనివాసరావు , జ్యోతి , విద్యా రాణి , సామాజిక కార్యకర్త వేముల సైదులు , నడిగోటి గణేష్ , సింగారం శ్రీను పాల్గొన్నారు.

# కొనుగోళ్లలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు


**క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షించాలి**

**ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు తలెత్తితే పూర్తి బాధ్యత కలెక్టర్లదే**

**గన్ని బ్యాగులు, హమాలీలు, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచాలి**

**ఒప్పందం మేరకు వాహనాలు సమకూర్చని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 12:** రాష్ట్రంలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, సీతక్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు కేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గన్ని బ్యాగులు, హమాలీలు, తూకం యంత్రాలు తదితర అవసరమైన సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలని, రవాణాకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒప్పందం మేరకు వాహనాలు సమకూర్చని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.గోదాముల కొరత ఉన్న ప్రాంతాల్లో రైతు బజార్లు, ఫంక్షన్ హాల్స్ తదితర భవనాలను తాత్కాలిక నిల్వ కేంద్రాలుగా వినియోగించాలని సూచించారు.మొక్కజొన్న పంట అధికంగా పండే జిల్లాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. అవసరమైన చోట పోలీస్ శాఖ సహకారంతో కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో ఎక్కడైనా సమస్యలు తలెత్తినా పూర్తి బాధ్యత సంబంధిత జిల్లా కలెక్టర్లదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొనుగోళ్ల పురోగతిపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదికలు పంపించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ జిల్లా ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు.వీడియో కాల్ కాన్ఫరెన్స్ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం, ఇబ్బందులు తలెత్తకుండా ఇకముందు ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారులను నియమించి తగిన చర్యలు తీసుకోవాలని. గన్ని బ్యాగులు, హమాలీలు, రవాణా వాహనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని,అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపడుతున్నామని, అవసరమైన చోట తాత్కాలిక నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేయాలని. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ధాన్యం, మొక్కజొన్న సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి దాన్యం మొక్కజొన్నల లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తిచేయడం కు సిద్ధంగా ఉండాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డి సి ఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ రమేష్, డిఎం సివిల్ సప్లై నరసింహారావు, డిఏఓ సరిత, డిఎం మార్కెటింగ్ వెంకటేశ్వర్లు, మెప్మా డీసీఎం విజయ, ఎంవిఐ సాయి చరణ్, మార్కెడ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల



**తొలి అక్షరం/రామన్నపేట మే 12:**ప్రజా అక్షరం దిన పత్రికఎడిటర్ సీనియర్ జర్నలిస్టు భూపతి శ్రీనివాస్ తండ్రి గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు భూపతి రామయ్య (98) ఇటీవల తీవ్ర అస్వస్థతతో మరణించిన నేపథ్యంలో మంగళవారం బూరుగుపల్లి గ్రామంలో భూపతి రామయ్య చిత్ర పటానికి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రామయ్య జీవించి ఉన్నంత కాలం నీతి, నైతికతతో విలువలతో కూడిన జీవనం గడిపారన్నారు. నివాళులర్పించిన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ



అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బూడిగే పెంటయ్య గౌడ్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇంజ నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మసిరెడ్డి సురేందర్ రెడ్డి, సర్పంచ్ చింతల సంపత్, మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ జూకంటి చెన్నయ్య భయ్యా మల్లప్ప, సుంకరి గోపాల్ జర్నలిస్టులు బాలకృష్ణ, ఎండి యూసఫ్, బాలరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు క్రైస్తవ మత పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో లారీ అన్లోడ్ కావాలి

### రైస్ మిల్లులో కనీస సౌకర్యాలు లేవు

### పావురాల లింగయ్య లారీ డ్రైవర్



**తొలి అక్షరం/రామన్నపేట మే 12:** రామన్నపేట మండల కేంద్రానికి పరిసర గ్రామాల్లో ఉన్న 31 వడ్ల కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన లోడైన లారీలను రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న మూడు రైసుమిల్లులకు పంపించడం జరుగుతున్నది. ప్రతి రైసుమిల్లులో లారీ అన్లోడ్ కావడానికి నాలుగు నుంచి ఐదు రోజులు పడుతుంది. రైస్ మిల్లులో ఉండడానికి లారీ డ్రైవర్లకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు ప్రధానంగా ప్రస్తుతం ఉన్న ఎండాకాలం దృష్ట్యా 40 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండటం వలన తాగడానికి వాటర్ కూడా ఇవ్వడం లేదు. లారీ మూడు రోజుల కంటే ఎక్కువగా లోడు వేసి ఉండడం ద్వారా వెయిట్ కు లారీ టైర్లు దెబ్బతింటున్నాయి. ప్రస్తుతం ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని తాత్కాలిక సౌకర్యాలు మిల్లు ఓనర్లు కల్పించడం లేదు ఓఆర్ఎస్ ప్యాకెట్ల సౌకర్యం కూడా అందుబాటులో లేదు. ఒరిస్సా లేబర్ల కంటే బీహార్ లేబర్ ల కంటే లారీ డ్రైవర్లను అద్వానంగా చూస్తున్నారు. ఒక్కొక్క లారీకి సుమారుగా నెలకు 1,20,000 నుంచి 1,50,000 వరకు కిస్తీలు కట్టవలసి ఉంటుంది. ఈ విధంగా ఐదు రోజులకు ఒక లోడు అయితే నెలలు నాలుగు నుంచి ఐదు రోడ్లు మాత్రమే వస్తున్నాయి నేటికీ వడ్ల కొనుగోలు ప్రారంభించి నెల రోజులు కావస్తుంది మూడు నుంచి నాలుగు లోడ్లు రావడం ద్వారా మాకు సుమారుగా 60000 నుంచి 70 వేల వరకు కిస్తీ డబ్బులు అప్పు రూపంలో తెచ్చి కట్టవలసి ఉంటుంది. రైతు పంట పండించిన రైతు బాగున్నాడు. వడ్లు తీసుకునే మిల్లర్లు బాగున్నారు మధ్యలో మా లారీ డ్రైవర్లను ఐదు రోజులు అన్లోడ్ కాకపోవడం ద్వారా ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులకు గురి అవుతున్నాములారీ మీద అకాల వర్షం వస్తే పట్టాకప్పడానికి తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుంది. ఎండ తీవ్రత వలన బాడీ డిఐటేషన్ గురి అవుతున్నది. ఇటు లారీ అన్లోడ్ కాక అటు కిస్తీ డబ్బులు చెల్లించలేక. సమయానికి ఎక్కడ భోజనం చేయాలనో అర్థం కాక ఎక్కడ పండుకోవాలో అర్థం కాక లారీ క్యాబిన్లో పడుకోవడం ద్వారా లారీ ఉష్ణోగ్రతకు ఎండ తీవ్రతకు శరీరం డి అడ్మిషన్ గురై హార్ట్ ఎటాక్ లారీ డ్రైవర్లకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. స్థానిక అధికారులు మిల్లు ఓనర్ల దగ్గరకు వస్తున్నారు వడ్ల కేంద్రాలకు వస్తున్నారు ఫోటోలు దిగుతున్నారు తప్ప లారీ డ్రైవర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలన్న వాదన ఒక్కరు కూడా వినిపించడం లేదు. నేటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు రైస్ మిల్లు ఓనర్లు త్వరగా 24 గంటల లోపు లారీని అన్లోడ్ చేయించాలి .

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా అమృతం వీర ఎన్నిక

- అమృతం వీరకు ఘన సన్మానం చేసిన జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్
- బీసీ ,ఎస్సి ,ఎస్టి, ఓబీసీ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని విజ్ఞప్తి




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 12:** హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా అమృతం వీర ఎన్నిక కావడంతో పలువురు నాయకులు, సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్ అమృతం వీరని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ సెక్రటరీ చంద్రయ్య, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షఫీ బాబా తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా వెనకబడిన వర్గాలైన బీసీ ,ఎస్సి ,ఎస్టి , ఓబీసీ ప్రజల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.అమృతం వీర మాట్లాడుతూ..మానవ హక్కుల పరిరక్షణే తమ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ బాధితులకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సంస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు న్యాయం జరిగేలా కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.

# విద్యాప్రాధాన్యతతో... మారుమూల తండాలో సమ్మర్ ఇంగ్లీష్ క్యాంప్ ప్రారంభం

### గిరాయ గుట్ట సర్పంచ్ కృష్ణవేణి హరినాయక్ ఆధ్వర్యంలో ఉచిత నోట్‌బుక్‌ల పంపిణీ

### పట్టణాలే కాదు, తండల్లోని పిల్లలకు కూడా ఆంగ్లం నేర్పించాలి: సర్పంచ్ కృష్ణవేణి హరినాయక్



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 12:** గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని నాగర్లగడ్డ ప్రాథమిక పాఠశాల మైదానం ఈ సారి సమ్మర్ క్యాంప్ కార్యక్రమంతో అక్షర జ్ఞానానికి నిలయమైంది. సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ క్యాంప్‌ను శ్రీ సరస్వతీ దేవి చిత్రపటానికి పూజలు చేసి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు.“చిన్నతనం నుండే ఇంగ్లీష్”సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ మాట్లాడుతూ, “నేటి సమాజంలో ఇంగ్లీష్ భాష ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. పట్టణాల్లోని విద్యార్థులే కాదు, మారుమూల తండాల పిల్లలు కూడా ఆంగ్లం అనర్గళంగా మాట్లాడాలి. గ్రామ పంచాయతీ పరిధిలో నర్సరీ నుండి డిగ్రీ వరకు చదువుతున్న ప్రతి ఒక్కరూ ఈ సమ్మర్ క్యాంప్‌లో హాజరై ఆంగ్ల పరిజ్ఞానం పొందాలని నా సంకల్పం” అని స్పష్టం చేశారు.సామూహిక పాల్గొనడం ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు నాయక్, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు రాణి పాండు, రాజు, మౌనిక రమేష్, కుమార్, సరిత నరేష్ బాబు, సువర్ణ మురళి, సరిత కిషన్, మాజీ వార్డు సభ్యులు బాలు, రిటైర్డ్ టీచర్లు దశరథ్ సార్, మోహన్ సార్, అంగన్‌వాడీ టీచర్ కవిత, యువకులు మంగులాల్, దశరథ్, శంకర్, గోపాల్, నర్సింలు, శ్రీధర్, విష్ణు, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో యోగా శిక్షణా కార్యక్రమం



**తొలి అక్షరం/షాద్‌నగర్, మే 12:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా విద్యా వారోత్సవాల సందర్భంగా రెండో రోజు కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కమలా అధ్యక్షతన యోగా శిక్షకుడు ఏ. నరసింహా గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, అధ్యాపకులకు యోగా శిక్షణ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కమలా మాట్లాడుతూ, యోగా వల్ల మానసిక ప్రశాంతత, ఆరోగ్యం సాధించవచ్చని, పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండటానికి యోగా తోడ్పడుతుందని తెలిపారు. యోగా శిక్షకుడు నరసింహా గౌడ్ ఆసనాల వల్ల రక్తప్రసరణ మెరుగుపడి, ప్రతి కణానికి పోషకాలు అందుతాయని, ప్రాణాయామం చేస్తే కణాలకు ఆక్సిజన్ ఎక్కువగా లభించి శక్తి పెరుగుతుందని వివరించారు.ప్రాణాయామం అంటే ప్రాణాన్ని పొడగించడమేనని, దానివల్ల ఆయుష్షు పెరిగి కణాలు స్వయంగా రిపేర్ అవుతాయని వైస్ ప్రిన్సిపల్ పాలాది శ్రీనివాసులు తెలిపారు. నరసింహా గౌడ్ సూక్ష్మ వ్యాయామాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామాలు చేయించి వాటి ప్రాముఖ్యత వివరించారు. హై బీపీ, డయాబెటిస్, థైరాయిడ్ వంటి వ్యాధులు నయమవుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో శాంతి, జయ, జ్యోతి, నదిరా, సత్యనారాయణ, అనురాధలతోపాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ నగర్‌లో హనుమన్నామ స్మరణ



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి.ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి అర్చకులు విశేష అభిషేకాలు,పూజలు చేశారు.స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తమలపాకుల దండలతో గర్భాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.భక్తులు భారీగా తరలివచ్చి హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రెసిడెంట్ కొండ నరసింహారావు మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధిలో కాలనీవాసులు అధిక సంఖ్యలో పాలుపంచుకున్నారని 215 మంది విరాళాలు ఇచ్చి అభివృద్ధికి తోడ్పడ్డారని తెలిపారు. ఆలయం పక్కనే గల 250 గజాల స్థలాన్ని 50 లక్షల రూపాయలతో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నామని తెలిపారు ఆలయ అభివృద్ధిలో భక్తులు కాలనీవాసులు దాతలు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు విరాళాలు ఇచ్చిన దాతలను ఈరోజు సన్మానించారు అనంతరం హనుమజ్జయంతి ప్రాముఖ్యత వివరించారు.హనుమజ్జయంతి భారతీయ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పర్వదినాల్లో ఒకటి.శ్రీరామ భక్తుడైన ఆంజనేయస్వామి జన్మించిన రోజుగా దీనిని భక్తులు ఘనంగా ఆచరిస్తారు.ఈ హనుమజ్జయంతిని పురస్కరించుకుని తిరుపతి శ్రీ కోదండరామస్వామి దేవాలయంలోనూ హనుమంత వాహనసేవను టి టి డి వైభవంగా నిర్వహిస్తుందన్నారు . అంతటి విశేషమైన హనుమజ్జయంతి ప్రాముఖ్యం ఇవాల్టి పరమార్థం అన్నారు.ఆలయంలో పోటెత్తిన భక్తజనం తో ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి.ఆలయంలో భక్తులు విశేష పూజలు,అర్చనలు,చందన అలంకరణలు చేశారు.సుమారు 10 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ కొంద్ర నరసింహారావు,జనరల్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి,జాయింట్ సెక్రెటరీ ఎన్ శ్రీనివాసులు,వైస్ ప్రెసిడెంట్ బాసాని నరసింగరావు,ట్రెజరర్ సోమిరెడ్డి,కమిటీ మెంబర్ తిరుపతి,రాజు,విజయ,అనంతమ్మ,రమాదేవి,అరుణ ప్రశాంత్ నగర్ లోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప ఆధ్వర్యంలో నూతన బీసీ జనసేన రాష్ట్ర అధ్యక్షుని పసుపుల ప్రశాంత్ నియామకం



**తొలి అక్షరం/షాద్ నగర్ , మే 12:** జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప ఆధ్వర్యంలో పసుపుల ప్రశాంత్ జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారు.ప్రశాంత్ మాట్లాడుతూ, “తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనసేనను ముందుకు తీసుకెళ్తాను. బీసీల అందరినీ ఏకం చేసి, ఒకే తాటిపైకి తీసుకువస్తాను“ అని హామీ ఇచ్చారు. బీసీ జనసేన కుటుంబ సభ్యులందరూ ప్రశాంత్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షురాలు జక్కుల జలజ, షాద్నగర్ టౌన్ అధ్యక్షురాలు కాటో భాగ్యలక్ష్మి గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు గడ్డమీద రమేష్, పసుపుల సత్యం, రాములు వెంకటయ్య, సార్ సాయి తరుణ్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూర్ ఎస్ఐకు వినతి పత్రం ఇచ్చిన వీఓఏలు




**తొలి అక్షరం/ఏన్కూర్ మే 12:** ఏన్కూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐకెపి వీఓఏ జేఏసీ ఆధ్వర్యంలో వీఓఏలు తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మంగళవారం నాడు ఏన్కూర్ ఎస్ఐ నారబోయిన సంధ్య ను పోలీస్ స్టేషన్ నందు కలిసి వీఓఏలు సమ్మె నోటీసుతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీఓఏ నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ పేదల అభివృద్ధి కోసం నిరంతరం సేవలందిస్తున్న వీఓఏలను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్నప్పటికీ, ఉద్యోగ భద్రత, సరైన వేతనం, సంక్షేమ సౌకర్యాల విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వీఓఏల ప్రధాన డిమాండ్లలో నెలకు 20 వేల కనీస వేతనం, ప్రత్యేక హెచ్ఆర్ పాలసీ అమలు, సీసీ సదుపాయాల కల్పన, పెండింగ్‌లో ఉన్న టీఏ బిల్లుల చెల్లింపు, 58 సంవత్సరాల వరకు ఉద్యోగ భద్రత వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు మే 18, 2026లోపు ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టి మరింత ఉధృతంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమ్మెకు ముందు పలు దశల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే జిల్లా పీడీలకు వినతిపత్రాలు అందజేయగా, మండల కేంద్రాల్లో ఏపీఎం, ఎంఎస్, వీఓఓబీ అధికారులకు సమ్మె నోటీసులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే మే 9న స్థానిక ఎమ్మెల్యేలను కలిసి సమస్యలను వివరించను న్నట్లు తెలిపారు. మే 13న రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలతో నిరసనలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రతి వీఓఏ ఉద్యమంలో చురుకుగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

# ఎస్ఎఫ్ఐ నేత స్పందన... బండి భగీరథపై కఠిన చర్యలు తీసుకోవాలి



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 12:** మంత్రి కొడుకులకు ఒక న్యాయం... మధ్య తరగతి వారికి ఒక న్యాయమా? అని ప్రశ్నిస్తూ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ బండి భగీరథ మీద నమోదైన పోక్సో కేసు విషయంలో ప్రభుత్వాన్ని తీవ్రంగా ఆరోపించారు. ప్రభుత్వం ఇంకా చర్యలు తీసుకోకపోవడం అమ్మాయిలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోవడమేనని హెచ్చరించారు.కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ మైనర్ బాలికకు మద్యం తాగించి అత్యాచారం చేయడం దారుణమని విమర్శించిన శ్రీకాంత్, ఇలాంటి నేరాలకు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రియాంక రెడ్డి కేసులో వేగంగా జరిగిన న్యాయం ఇక్కడ ఎందుకు జరగడం లేదని ప్రభుత్వం వివరణ ఇవ్వాలని అడిగారు.**భేటీ పడావో, బేటి బచావో‘ నినాదాల మధ్య దుర్మార్గత్వం** ఒకప్పుడు ‘భేటీ పడావో, బేటి బచావో‘ అని అరిచిన బిజెపి నేతలు ఇప్పుడు మైనర్ బాలికలపై జరిగే అత్యాచారాలకు ఎందుకు మౌనంగా ఉన్నారని శ్రీకాంత్ ప్రశ్నించారు. దిశ చట్టం రూపొందించినా మహిళలపై అత్యాచారాలు ఆగడం లేదని, భారతమ్మకు అన్యాయం జరిగితే కనీసం న్యాయం చేయలేకపోతున్నారని ఆరోపించారు. బిజెపి నేతలు మహిళలకు భరోసా ఇవ్వగలరా? అని సవాలు విసిరారు.**మంత్రి పదవి తప్పించాలి, లేకపోతే ఉద్యమాలు** బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించాలని, బండి భగీరథపై రాజ్యాంగబద్ధ చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నేత స్పష్టం చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. బాధితుల తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా నిలబడాలని కోరారు.

# పదివేల రూపాయల కోసం దారుణ హత్య.. మద్యం మత్తులో మహిళా వ్యామోహంతో కేశవులు ప్రాణాలు కోల్పోయారు

### షాద్‌నగర్ శివారులో జరిగిన హత్య కేసు చేదించిన పోలీసులు.. డీసీపీ శిరీష్‌లు రివార్డులు ప్రదించారు







**తొలి అక్షరం/షాద్ నగర్, మే 12:** రంగారెడ్డి జిల్లా షాద్‌బాద్ మండలం షాద్‌నగర్ శివార్లో పదివేల రూపాయల కోసం ఓ మహిళతో సహా ఇద్దరు వ్యక్తులు దారుణంగా హత్య చేసిన సంఘటన సంచలనం సృష్టించింది. ఈ కేసును అత్యంత వేగంగా చేదించిన పోలీసులు నిందితులైన పుల్లం గోవిల్ బజారన్న, బైన్ల యాదమ్మలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. **కేసు వివరాలు** షాద్‌బాద్ మండలం సర్దార్‌నగర్‌కు చెందిన శ్రీనివాసరావు ఫామ్‌హౌస్‌లో పనిచేస్తున్న కేశవులు ఈనెల 9న మధ్యాహ్నం యజమాని దగ్గర నుంచి 50 వేల రూపాయలు తీసుకొని పరిగి వెళ్లాడు. భూమి వివాదంలో లాయర్‌కు 40 వేల చెల్లించి, మిగిలిన 10 వేలు జేబులో పెట్టుకొని రాత్రి 8:30కి తిరిగి ప్రయాణించాడు. 9:30కి షాద్‌నగర్ బస్టాండ్‌లో దిగి, భార్య పద్మకు 'ఇంటికి వస్తున్నాను' అని చెప్పాడు. తర్వాత ఆమె ఫోన్లకు స్పందించలేదు.మరుసటి రోజు వీర్లపల్లి వెళ్లే మార్గంలో ఓ వెంచర్‌లో అతని మృతదేహం కనుగొనబడింది. పోలీసులు కేశవులను గుర్తించి భార్య పద్మకు సమాచారం ఇచ్చారు. ఏసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సీఐ సీతారాం విచారణ చేపట్టారు.**విచారణలో వెలుగు చూసిన నిజాలు** కేశవులు బస్టాండ్‌లో దిగిన తర్వాత సమీప లక్కీ వైన్స్ షాప్‌లో మద్యం సేవించాడు. అక్కడ పుల్లం గోవిల్ బజారన్న అతనికి పరిచయమై, అతని దగ్గర డబ్బులు ఉన్నాయని గ్రహించి దోచుకోవాలని ప్లాన్ వేశాడు. కలిసి మద్యం తాగుతూ సన్నిహితులు అయ్యారు. ఆ సమయంలో బైన్ల యాదమ్మ మద్యం కొనుగోలు చేయడానికి వచ్చింది. కేశవులు ఆమెపై మోహం పడ్డాడు. దాన్ని ఉపయోగించుకుని బజారన్న అతన్ని ఉచ్చులోకి తీసుకెళ్లాడు.యాదమ్మతో వెయ్యి రూపాయలు బేరమాడి, ఇద్దరినీ వీర్లపల్లి రోడ్డులోని వెంచర్‌కు తీసుకెళ్లాడు. అక్కడ యాదమ్మను చాటుకుని, 'అతన్ని చంపితే మరో వెయ్యి ఇస్తాను' అని ఆశపెట్టి, బండాయితో మోగి కేశవులను హత్య చేశాడు. 10 వేల రూపాయలు దొంగిలించి పరారయ్యాడు. ఆ రోజు గద్వాలకు వెళ్లి, తిరిగి వచ్చాడు. పోలీసులు షాద్‌నగర్‌లోని అతని ఇంటి వద్ద మకామ్ వేసి అరెస్టు చేశారు. అతని వద్ది నుంచి 3,900 రూపాయలు స్వాధీనం చేసుకుని, యాదమ్మను కూడా పట్టుకుని రిమాండ్‌కు పంపారు. హత్యా స్థలంలో వదిలివేసిన రక్తపు మరకలతో ఉన్న షర్టు కీలక సాక్ష్యంగా నిలిచింది.**పోలీసులకు రివార్డులు** ఈ కేసును వేగంగా చేదించిన పోలీసులను షాద్‌నగర్ డీసీపీ శిరీష్ అభినందించారు. అత్యంత సమర్థవంతంగా పురోగతి సాధించిన వారికి రివార్డులు అందజేశారు.

# ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు..





**తొలి అక్షరం/ఏన్కూర్ మే 12:** ఏన్కూర్ మండల పరిధిలోని హిమాంనగర్ గ్రామంలో మంగళవారం హనుమత్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ పురోహితులు సాయికిరణ్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళహారతి నిర్వహించారు. యువకులు భజనలు, కోలాటాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. హనుమత్ పారాయణాన్ని పఠించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రసాదాలను పంపిణీ చేశారు.

# ఉమ్మడి వీర్లపల్లి గ్రామపంచాయతీలోని అప్పారెడ్డిగూడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయం

### బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులకు పోటీ ఇవ్వలేకపోయిన కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు

### గెలుపొందిన సభ్యులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### గెలుపుకు కృషి చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పాలకవర్గం



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 12:** షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని ఉమ్మడి వీర్లపల్లి గ్రామ పంచాయతీలోని అప్పారెడ్డి గూడ గ్రామంలో ఈరోజు బుధవారం జరిగిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన 9మంది అభ్యర్థులకు గాను 7మంది సభ్యులు గెలిచి ప్రెసిడెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్లుగా ఎన్నికైనారు.నూతనంగా ఎన్నికైన సభ్యులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని మొదల్లగూడ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గెలుపొందిన సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో విజయం సాధించడంతో సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామీణ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టంగా తెలుస్తుందని రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించబోతుందని అన్నారు. పాలకవర్గం గెలుపు కృషిచేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి నూతనంగా ఎన్నికైన సభ్యులు కృతజ్ఞత తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీర్లపల్లి సర్పంచి చిందం పాండు,మాజీ సర్పంచులు జెకే నర్సిమ,సుధాకర్ గౌడ్,ఉపసర్పంచ్ నాగయ్య,మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ నాగుల నరసింహ,వైస్ ప్రెసిడెంట్ వద్ది జగన్,సెక్రటరీ దివిటి నరసింహ,క్యాషియర్ గడ్డం నవీన్,డైరెక్టర్లు నాగుల రాజు,నాగుల రమేష్,నాగుల శ్రీకాంత్ మరియు యువకులు పాల్గొన్నారు.

# మనసు నిండుగా.. ఆరోగ్యానికి అండగా..


- సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే "వీర్ల పల్లి శంకర్".. 
- ఆరోగ్య బాధితులకు సర్కారు అండగా ఉంటుందన్న ఎమ్మెల్యే 
- షాద్‌నగర్ అసెంబ్లీ వ్యాప్తంగా 83 చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 12:** మనసు నిండుగా.. ఆరోగ్యానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిరుపేద అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి పెద్ద పెద్ద ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోవడానికి ఇబ్బంది పడే నిరుపేదల కోసం ప్రభుత్వం సీఎం సహాయ నిధిని పెద్ద ఎత్తున అందజేస్తుందని వెల్లడించారు. ఇందులో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా 83 చెక్కులు ఈ సందర్భంగా ఆయన అందజేశారు. ఫరూక్ నగర్ మండల లబ్ధిదారులకు 24, కొత్తూరు మండలానికి 14, కొందరుకు మండలానికి 10, కేశంపేట మండలానికి 14, నందిగామ మండలానికి నాలుగు, జిల్లేడు కూడా మండలానికి నాలుగు చెక్కులతో పాటు, షాద్నగర్ మున్సిపాలిటీ కి సంబంధించి 13 చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.


# కొనుగోలు కేంద్రాల్లో కష్టాలకు ప్రభుత్వమే కారణం

- సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



**తొలి అక్షరం/ఏన్కూర్, మే 12:** కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆరోపించారు. సిపిఎం ఏన్కూర్ మండల కమిటీ సమావేశం పార్టీ కార్యాలయంలో ఇటికల లెనిన్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి, మొక్కజొన్న పంటలను అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులు లేకపోవడం, కాటా అయిన ధాన్యాన్ని తరలించేందుకు లారీలు అందుబాటులో లేక రైతులు రోజులు తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు కళ్లల్లో కన్నీరు పెట్టుకునే పరిస్థితి నెలకొందని అన్నారు.తరుగుపేరు చెప్పి బస్తాకు పది కిలోల వరకు కటింగ్ చేయడం రైతులపై జరుగుతున్న బహిరంగ దోపిడీ అని ఆయన మండిపడ్డారు. వెంటనే అన్ని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్ని సంచులు, లారీలు, తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, డివిజన్ కమిటీ సభ్యులు బానోతు బాలాజీ, ఏర్పుల రాములు, రేగళ్ల తిరుమలరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు భూక్యా లక్ష్మా, నందూరి శ్రీనివాసరావు, నరసింహారావు, పద్మ, తమ్మినేని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బాల సంస్కార్-2026





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బాల సంస్కార్-2026 హన్మకొండ కే ఎల్ ఎన్ రెడ్డి కాలనీ శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి తెలిపారు.జీవన నిర్మాణం,మానవ నిర్మాణం,శీల నిర్మాణం నందు సహాయపడే భావజాలాన్ని నేర్చుకొనుట నేడు అత్యంత ఆవశ్యకం,మేధస్సుతో పాటు మానవీయతను హృదయంలో ఆర్ద్రతను పెంపొందించుకున్నప్పుడే మనిషి పరిపూర్ణతకు సార్థకత.ఆ కార్య సాధనలో భాగంగా శారీరక,మానసిక,నైతిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక విషయాలను నేటి చిన్నారులకు తెలియజేయడానికి విద్యార్థుల కోసం ప్రత్యేకమైన వేసవి శిక్షణ శిబిరాన్ని శ్రీ రామకృష్ణ మఠం హైదరాబాద్ వారి మార్గదర్శనంలో నిర్వహించబడును.అని శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.తేది 15-05-2026 నుండి మే 24-05- 2026 వరకు 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు బాలబాలికలకు,ఉదయం 6 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు 1800/- రుసుము తో యోగాసనాలు, ధ్యానం.సంస్కృత సంభాషణ శిక్షణ,అల్పాహారం,పాలు,నైతిక శిక్షణా తరగతులు,ఆటలు,అభ్యాసము (ఏకాగ్రత, క్రమ శిక్షణ,సృజనాత్మకత) తో పాటు మాతృ భక్తీ,పితృ భక్తీ,ఆదర్శ విద్యార్థి,భారతీయ వారసత్వ వైభవం,ఏకాగ్రత రహస్యం,లక్ష్య నిర్దేశినం,నాయకత్వ లక్షణాలు,సమయ సద్వినియోగం,మన ఆచారాలు ఆదర్శాలు అంశాలపై నైతిక శిక్షణా అంశాలు శిక్షణ ఉంటుందని తెలిపారు.ఈ శిక్షణకు సంబంధించిన పుస్తకములు,కలము,ప్రతిరోజు అల్పాహారము,పాలు,సాహిత్య సాంస్కృతిక పోటీలు,బహుమతులు అందజేస్తామని తెలిపారు.విద్యార్థులు ప్రతిరోజు తెల్లని దుస్తులు తప్పక ధరించాలి.పర్యావరణ పరిరక్షణ,స్వయంసేవ శిక్షణలో భాగంగాఅల్పాహారం కోసం ప్లేటు,గ్లాసు వెంట తీసుకుని రావాలన్నారు.దరఖాస్తులు పరిమితంగా స్వీకరించబడునని,దరఖాస్తుల కోసం శ్రీ రామకృష్ణ సేవా సమితి,కే.ఎల్.ఎన్ రెడ్డి కాలనీ,హన్మకొండ,సెల్ 7981020297,9949290545, 939170053 లో సంప్రదించాలని తెలిపారు.

# బండి భగీరథ్ పోక్సో కేసు: బీజేపీ మౌనం వద్దు, తక్షణ చర్యలు తీసుకోవాలి

### - ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 12:** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పై నమోదైన పోక్సో కేసులో బీజేపీ నాయకులు మౌనం విడిచి వెంటనే స్పందించాలని నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫరూక్ నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామ సర్పంచ్ చందు నాయక్ డిమాండ్ చేశారు. ఆరోపణలు ఎదురుకుంటున్న మంత్రి కి షాద్ నగర్ బీజేపీ నాయకులు సన్మానం చేయడం శిగ్గుచేటని అన్నారు.మైనర్ బాలికకు మద్యం త్రాగించి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ కేసు అత్యంత తీవ్రమైనదని, ఇలాంటి ఘటనల్లో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా చట్టం తన పని తాను చేసుకోపోతుందని అన్నారు. బాధితురాలికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పోక్సో వంటి తీవ్రమైన కేసుల్లో ఆలస్యం చేయడం సమాజానికి తప్పు సంకేతాలు పంపినట్టేనని, నిందితుడు ఎవరైనా సరే చట్టం ముందు అందరూ సమానమేనని ప్రభుత్వం నిరూపించాలని పేర్కొన్నా రు. ఈ కేసులో నిజాలు వెలుగులోకి తీసుకువచ్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీపడకూడదని ఆయన అన్నారు.

# ఫాతిమా మాత భక్తి విశ్వాసాలను ప్రపంచమంతటా కొనియాడుచు

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
- ఫాతిమాపూర్ చర్చిలో వార్షికోత్సవ వేడుకలు





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 12:** ఫాతిమా మాత భక్తి విశ్వాసాలను ప్రపంచమంతటా కొనియాడుచున్నారని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఫాతిమాపూర్ లో వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తీగాపూర్ సర్పంచ్ జయప్రద జగన్ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్,మాజీ వార్డు సభ్యులు కుమ్మరి వెంకటేష్,పీర్లగూడెం శ్రీశైలం గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు నందు గౌడ్.బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్,శివ చారి,ఫాదర్ సోలమన్,ఫాదర్ బాల,దిలీప్ రెడ్డి, అల్బిన్ రెడ్డి, మరెడ్డి,బాల్రెడ్డి,చిన్నపరెడ్డి,జోసెఫ్ రెడ్డి,ఇన్నారెడ్డి,మారెడ్డి,జైపాల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,వినయ్ రెడ్డి,తుమ్మ దిలీప్ రెడ్డి,ఆరోగ్య రెడ్డి,నీలిష్ రెడ్డి,మాథియాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ జై భవాని అనే నామస్మరణతో మార్మోగిన కడిపికొండ




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ జిల్లా కాజీపేట మండలం లోని కడిపికొండ శివాలయం విధి దగ్గర సనాతన సేన జాగర్లపూడి శ్రీనివాస్ శర్మ గ్రామ పూజారి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.ఈ ఆవిష్కరణలో భాగంగా సిద్ధయోగి స్వామి చైతన్య ఆనందు మహారాజ్, పాల్గొన్నారు.చత్రపతి శివాజీ మహారాజ్ కు సనాతన సేన పూలమాలవేసి హారతి ఇవ్వడం జరిగింది.జై శివాజీ జై భవాని అనే నామస్మరణతో మార్మోగిపోయింది.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హైందవ సోదరలు తరలివచ్చారు.సిద్దయోగి స్వామి ఆనంద్ మహారాజ్ హైందవ ధర్మం ప్రసంగించారు.

# కొండగట్టు అంజన్న చెంత కూన శ్రీశైలం గౌడ్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే12:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మంగళవారం సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు ఘనస్వాగతం పలికారు.

**స్వామివారి సేవలో ప్రత్యేక పూజలు:**

శ్రీశైలం గౌడ్ స్వామివారిని దర్శించుకుని,దేశం,రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ మహా మండపంలో అర్చకులు ఆయనకు వేదోక్త ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**హనుమాన్ మాల విరమణ:**

శ్రీశైలం గౌడ్ తనయుడు కూన కృష్ణ గౌడ్ సైతం ఈ పర్యటనలో పాల్గొన్నారు.హనుమాన్ దీక్షలో ఉన్న ఆయన క్షేత్రంలోని హనుమాన్ మాల విరమణ కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం: జక్కా మహబూబ్ రెడ్డి

- చింతలపల్లిలో మృతి చెందిన సాయికుమార్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు
- ఆర్థిక సాయం మరియు బియ్యం పంపిణీ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే12:** కష్టాల్లో ఉన్న బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని పార్టీ మండల నాయకులు, ముడిపల్లి మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు.మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన కమటం సాయికుమార్ ఇటీవల మృతి చెందగా, మంగళవారం జక్కా మహబూబ్ రెడ్డి, జక్కా ఇంద్రసేన రెడ్డిలు ఆయన కుటుంబాన్ని సందర్శించి ఓదార్చారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ.3 వేల నగదు మరియు 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిల సహకారంతో బాధిత కుటుంబా లను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ప్రభుత్వం తరపున అందే సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన వెంకన్న యాదవ్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వండ్లకొండ కుమార్, మాజీ సర్పంచ్ కాటం మల్లారెడ్డి, వడ్ల కొండ ఉప్పలయ్య, కుంట రవి, ఎల్లాగౌడ్, అన్వేష్, రాంబాబు, సుధాకర్, వంశీ, కాటం వెంకటరెడ్డి, రసాల వీరన్న, అజీమ్, కేదరి, ఐలయ్య,ఎడ్ల నితీష్,కమటం యాకయ్య,యర్రం రాజు యాదవ్,ఎలేందర్,తదితరులు పాల్గొన్నారు

# అంజన్న సన్నిధిలో ఆత్మీయ సేవా పరిమళం

- దైవ కార్యంలో భక్తుల దాహార్తిని తీర్చిన రాచకొండ శివకుమార్
- పండుగ వేళ ప్రజల చెంతకు.. రాచకొండ శివకుమార్ సేవా సంకల్పం
- బీరప్పగడ్డలో రాచకొండ శివకుమార్ ఆధ్వర్యంలో 'మజ్జిగ'ప్రసాదం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే12:** ఆధ్యాత్మికత అంటే కేవలం గుడికి వెళ్లడమే కాదు ఆ గుడికి వచ్చే భక్తుడి కష్టాన్ని పంచుకోవడం కూడా అని నిరూపించారు బిజెపి యువ నాయకులు,బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శివకుమార్. హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని అంజన్న భక్తుల కోసం ఆయన చేపట్టిన సేవా కార్యక్రమం బీరప్పగడ్డ డివిజన్‌లో ఆత్మీయతను పంచింది.

**మండే ఎండలో...చల్లని మజ్జిగ:**

రోహిణి కార్తె ప్రభావమో ఏమో గానీ భానుడు భగభగలాడుతున్న వేళ..మండే మార్కెట్ ప్రాంతంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు ఎండ తీవ్రతతో ఇబ్బంది పడకుండా శివకుమార్ బృందం అండగా నిలిచింది.స్వామివారి ప్రసాదంతో పాటు చల్లని మజ్జిగను పంపిణీ చేస్తూ భక్తుల దాహార్తిని తీర్చారు.ఎండలో అలసివచ్చిన భక్తుడికి గుక్కెడు మజ్జిగ ఇవ్వడం సనాతన ధర్మం నేర్పిన సంస్కారం అంటూ శివకుమార్ తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.

**ప్రజల కోసమే ప్రతి అడుగు:**

ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ..ప్రతి పండుగను ప్రజల మధ్యే జరుపుకోవడం తనకు ఆనందాన్ని ఇస్తుందని ప్రజాసేవే పరమోన్నత ధర్మమని పేర్కొన్నారు.బలానికి,భక్తికి ప్రతీక అయిన వీరాంజనేయుని ఆశీస్సులతో డివిజన్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పిట్ల శ్రీనివాస్,ప్రదీప్, సత్యరాజ్ గౌడ్, బూత్కూరి నవీన్,సాయిబాబా, పవన్, వంశీ, కార్తీక్ రెడ్డి, గుణాకర్,నితీష్ రెడ్డి,ప్రణవ్ తదితరులు పాల్గొని భక్తులకు సేవలందించారు. ఆధ్యాత్మిక భావంతో పాటు సామాజిక బాధ్యతను చాటుకున్న ఈ కార్యక్రమం స్థానికంగా చర్చనీయాంశమైంది.



# అంజన్న సన్నిధిలో మాజీ కార్పొరేటర్ బన్నాల గీత

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే12:** హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మంగళవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.బీరప్పగడ్డ మండే మార్కెట్‌లోని హనుమాన్ దేవాలయం,ఎన్జీఆర్ఐ అభయాంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..హనుమాన్ మాల ధరించిన భక్తులు ఎంతో నిష్ఠతో దీక్షను పూర్తి చేసి,



జయంతి పర్వదినాన విరమించడం అభినందనీయమన్నారు.దీక్షా పరులందరి కోరికలు నెరవేరాలని, ఆ హనుమంతుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఉప్పల్ మండే మార్కెట్ ప్రాంతంలో మహంకాళి నరసింహ ముదిరాజ్, బజారు రామరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆమె పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఎదుల్ల కొండల్ రెడ్డి,ముద్దం శ్రీనివాస్ యాదవ్,బాలకృష్ణ గౌడ్,శ్యామ్,బంటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్రం వైఫల్యం: తోర్తి అరవింద్

- కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం



**తొలి అక్షరం/కరీంనగర్ మే 12:** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే నీట్ 2026 పరీక్షలో ప్రశ్నాపత్రం లీకేజీ ఆరోపణలు వెలుగులోకి రావడంతో యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ఉపద్యేక్షులు తోర్తి అరవింద్ ఆధ్వర్యం లో అల్గునూరు చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తోర్తి అరవింద్ మాట్లాడుతూ.. విద్యార్థులు సంవత్సరాల పాటు కష్టపడి సిద్ధమవుతుంటే, పరీక్షల నిర్వహణలో జరుగుతున్న నిర్లక్ష్యం మరియు అవకతవకలు వారి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి.ఈ నేపథ్యంలో, నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, విద్యార్థుల భవిష్యత్తుపై నిర్లక్ష్య వైఖరి అవలంబించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు ఎన్నో ఆశలతో పరీక్షలకు సిద్ధమవుతుంటే, ప్రశ్నాపత్రాల లీకేజీలు వారి శ్రమను వృథా చేస్తున్నాయి. పరీక్షా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దెబ్బతింటోంది అని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా, నీట్2026 పై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు, కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జక్కుల అఖిలేష్, కరీంనగర్ పట్టణ ఉపాధ్యక్షులు బుర్ర రాహుల్, ఆశిష్, కొమ్మ శ్రీనివాస్, రేవంత్ సాయి, సాయి దేవ హర్ష, పలువురు నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దృశ్యం 3 తెలుగు ట్రైలర్ విడుదల..
## ఈసారి వెంకటేష్ రీమేక్ లేదు!




మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'దృశ్యం 3' తెలుగు ట్రైలర్ విడుదలైంది. సోమవారం విడుదలైన ఈ ట్రైలర్‌తో తెలుగు ప్రేక్షకుల్లో ఉన్న ఓ ముఖ్యమైన సందేహానికి తెరపడింది. గత రెండు భాగాల్లా కాకుండా, ఈసారి వెంకటేష్‌తో రీమేక్ ఉండదని, మలయాళ వెర్షన్‌నే తెలుగులో డబ్ చేసి విడుదల చేయనున్నారని స్పష్టమైంది. మోహన్‌లాల్ పుట్టినరోజు సందర్భంగా మే 21న ఈ చిత్రం మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

ఈసారి కథలో కొత్త కోణాన్ని చూపించబోతున్నట్టు దర్శకుడు జీతూ జోసెఫ్ తెలిపారు. "గత రెండు భాగాల్లో జార్జ్ కుట్టికి తన వెనుక ఎవరున్నారో తెలుసు. కానీ ఈసారి తనను ఎవరు వెంబడిస్తున్నారో, శత్రువు ఎవరో తెలియని భయంలో అతను ఉంటాడు. ఇదే ఈ సినిమాను ప్రత్యేకంగా నిలబెడుతుంది" అని జీతూ జోసెఫ్ వివరించారు. ఈ తెలియని భయమే ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచుతోంది.

ఇటీవల కొచ్చిలో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మోహన్‌లాల్ సరదాగా మాట్లాడుతూ.. "జార్జ్‌కుట్టిని కాపాడమని నేను చాలాసార్లు అడిగాను, కానీ అతను ఇంకా సేఫ్ కాలేదు. కాబట్టి మీరు దృశ్యం 4 కూడా ఆశించవచ్చు" అని వ్యాఖ్యానించి, సీక్వెల్స్‌పై ఆసక్తిని పెంచారు. ఈ చిత్రంలో మీనా, అన్సిబా హసన్, ఎస్తేర్ అనిల్, సిద్దిఖ్, ఆశా శరత్ వంటి వారు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోనీ పెరుంబవూర్ నిర్మించిన ఈ చిత్రం రన్ టైమ్ 2 గంటల 39 నిమిషాలుగా ఉంది. సినిమాకు సెన్సార్ బోర్డు ఖ/యూ సర్టిఫికెట్ జారీ చేసింది. మే 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# శర్వానంద్ 'భోగి'.. మందారంగా డింపుల్ హయతి

యంగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'భోగి'. సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి హీరోయిన్ డింపుల్ హయతి ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'మందారం' అనే పాత్రలో నటిస్తోంది.

"ప్రపంచం కోరుకున్న అందం.. కానీ ఆ ఆత్మను ఎవరూ అర్థం చేసుకోలేకపోయారు" అనే క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఎర్ర చీరలో డింపుల్ హయతి ఎంతో పవర్‌ఫుల్‌గా, బోల్డ్‌గా కనిపిస్తోంది. చేతిలో విసనకర్ర పట్టుకుని తీక్షణంగా చూస్తున్న ఆమె లుక్, 1960ల నాటి వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఉంది. ఆమె పాత్ర చాలా శక్తిమంతంగా, ఎవరినీ లెక్కచేయని తత్వంతో ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతోంది.

ఇటీవలే ఈ సినిమా నుంచి మరో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ఫస్ట్ లుక్‌ను కూడా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆమె 'కందుల సులోచనా రాణి' అనే పాత్రలో మోదుగ ఆకులతో బుట్టలు అల్లే పల్లెటూరి యువతిగా కనిపించింది. ఈ చిత్రంలో శర్వానంద్ 'గంగ' అనే పాత్రలో నటిస్తున్నాడు.

1960ల కాలంలో తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని ఓ కల్పిత గ్రామం నేపథ్యంలో ఈ సినిమా కథ సాగుతుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమాను ఆగస్టు 28న రక్షాబంధన్ కానుకగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు.



# హీరోల బాటలో రకుల్ యూటర్న్.. మరో రమ్యకృష్ణ కానుందా?

ఒకప్పుడు హీరోలు తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకొని.. ఆ తర్వాత యూటర్న్ లో భాగంగా విలన్ గా ప్రేక్షకులను మెప్పిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే గ్లామర్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ తన కెరీర్‌లో అత్యంత సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. ఎప్పుడూ చిలిపి పాత్రలు, గ్లామరస్ రోల్స్‌తో అలరించే ఈ భామ, ఇప్పుడు ఏకంగా రామాయణంలో 'శూర్పణఖ'గా నెగటివ్ షేడ్ ఉన్న పాత్రలో కనిపించబోతోంది. నితేష్ తివారీ ప్రతిష్టాత్మక చిత్రంలో రకుల్ చేస్తున్న ఈ ప్రయోగం చూస్తుంటే, ఆమె మరో రమ్యకృష్ణలా పవర్‌ఫుల్ విలనిజం పండించబోతోందని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ విశేషాలు మీకోసం..

నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఇండియన్ బిగ్గెస్ట్ మూవీ 'రామాయణ'లో రకుల్ ప్రీత్ సింగ్ ఎంట్రీ ఖరారైందనే వార్త ఫిల్మ్ నగర్‌లో సెన్సేషన్ సృష్టిస్తోంది. ఈ సినిమాలో రావణాసురుడి సోదరి శూర్పణఖ పాత్రను రకుల్ పోషించబోతుందట. ఎప్పుడూ కమర్షియల్ సినిమాల్లో మెరిసే రకుల్, కథను మలుపు తిప్పే ఇలాంటి క్లిష్టమైన పాత్రను ఎంచుకోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

గతంలో రమ్యకృష్ణ వంటి వారు నెగటివ్ టచ్ ఉన్న పాత్రలు చేసి తమ నట విశ్వరూపాన్ని చూపించారు. ఇప్పుడు రకుల్ కూడా అదే బాటలో నడుస్తోంది. హీరోయిన్ అంటే కేవలం గ్లామర్ మాత్రమే కాదు, నటనకు ఆస్కారమున్న నెగటివ్ షేడ్స్ కూడా చేయగలనని ఆమె నిరూపించుకోవాలని చూస్తోంది. ఈ పాత్ర కనుక క్లిక్ అయితే, రకుల్ కెరీర్ గ్రాఫ్ పూర్తిగా మారిపోవడం ఖాయం. ఈ సినిమాలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. కన్నడ రాకింగ్ స్టార్ యష్ రావణాసురుడిగా కనిపించబోతుండగా, ఆయనకు సోదరిగా రకుల్ తన పెర్ఫార్మెన్స్‌తో పోటీ పడనుంది. ఇక యష్, రకుల్ కాంబినేషన్ వెండితెరపై ఎలా ఉంటుందోనని అభిమానులు ఇప్పటి నుంచే ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. శూర్పణఖ పాత్ర రామాయణంలో చాలా కీలకమైనది. ఒకరకంగా కథలో ఘర్షణ మొదలయ్యేది ఆమెతోనే. ఈ పాత్రలో రకుల్ సక్సెస్ అయితే, భవిష్యత్తులో ఆమె కోసం మరిన్ని వైవిధ్యమైన, నెగటివ్ షేడ్ ఉన్న పాత్రలు క్యూ కట్టడం గ్యారెంటీ. కేవలం అందంతోనే కాదు, తనలోని నటనతోనూ ఆడియన్స్‌ను భయపెట్టేందుకు రకుల్ సిద్ధమవుతోంది. స్టార్ హీరోయిన్ స్థాయి నుంచి గ్రే షేడ్ పాత్రకు యూటర్న్ తీసుకోవడం రకుల్ చేస్తున్న పెద్ద రిస్క్ అనే చెప్పాలి. కానీ, ఇలాంటి రిస్క్ తీసుకుంటేనే నటిగా గుర్తింపు వస్తుంది. మరి రామాయణంలో శూర్పణఖగా రకుల్ ఎంతవరకు మెప్పిస్తుందో చూడాలి.

# ఎన్టీఆర్-నీల్ క్రేజీ అప్డేట్.. ముందుగానే ఫస్ట్ గ్లింప్స్?

2027 జూన్ 11న సినిమా రిలీజ్ అని తాజా సమాచారం

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్' ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ టాలీవుడ్‌లో చక్కర్లు కొడుతోంది. 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రంపై దేశవ్యాప్తంగా అంచనాలు నెలకొన్నాయి. కాగా, తారక్ పుట్టినరోజు సందర్భంగా మే 20న ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేస్తారని అందరూ భావించారు. అయితే, అభిమానుల ఉత్సాహాన్ని మరింత పెంచేలా మేకర్స్ ఒక రోజు ముందుగానే ఈ గ్లింప్స్‌ను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మే 19 అర్ధరాత్రి 12 గంటలకు ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసి, తారక్ పుట్టినరోజు వేడుకలను ముందుగానే ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. దీంతో అభిమానుల సంబరాలు అర్ధరాత్రి నుంచే మొదలయ్యే అవకాశం కనిపిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ పాన్-ఇండియా చిత్రం '===' తర్వాత తారక్ చేస్తున్న సోలో ప్రాజెక్ట్ కావడంతో దీనిపై భారీ హైప్ నెలకొని ఉంది. ఈ చిత్రాన్ని 2027 జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. ప్రశాంత్ నీల్ మార్క్ యాక్షన్, ఎలివేషన్స్‌తో తారక్‌ను ఎలా చూపిస్తారోనని సినీ ప్రియులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.



# మహాకాళేశ్వరుడి సన్నిధిలో తమన్నా..

ప్రముఖ నటి తమన్నా ఈ తెల్లవారుజామున మధ్యప్రదేశ్‌లోని ప్రసిద్ధ ఉజ్జయిని మహాకాళేశ్వర ఆలయాన్ని సందర్శించారు. బ్రహ్మ ముహూర్తంలో జరిగే అత్యంత పవిత్రమైన 'భస్మ హారతి' సేవలో ఆమె పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తులు ధరించి, తన స్నేహితురాలు, నిర్మాత ప్రజ్ఞా కపూర్‌తో కలిసి ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. వేద మంత్రోచ్చారణలు, గంటల నాదాల మధ్య జరిగిన ఈ క్రతువులో తమన్నా అత్యంత భక్తిశ్రద్ధలతో లీనమై ప్రార్థనలు చేస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

దర్శనం అనంతరం తమన్నా మీడియాతో మాట్లాడుతూ, "దైవ పిలుపు ఉన్నప్పుడే ఎవరైనా ఈ క్షేత్రాన్ని దర్శించుకోగలరు. ఈ రోజు భస్మ హారతిని వీక్షించే అవకాశం కలగడం నా అదృష్టం. అక్కడ కూర్చుని ఆ ఆధ్యాత్మిక ప్రకంపనలను అనుభూతి చెందడం ఒక గొప్ప శక్తిని ఇచ్చింది" అని తన సంతోషాన్ని పంచుకున్నారు. ఆలయ గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, తన రాబోయే ప్రాజెక్టులు విజయవంతం కావాలని మొక్కుకున్నారు. సినిమాల విషయానికి వస్తే, తమన్నా త్వరలో సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'వ్యాన్' అనే ఫోక్‌లోర్ థ్రిల్లర్‌లో నటించబోతున్నారు. ఏక్తా కపూర్, టీవీఎఫ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 ఆగస్టు 28న రక్షా బంధన్ కానుకగా విడుదల కానుంది. మధ్య భారతదేశంలోని దట్టమైన అడవుల నేపథ్యంలో, పురాతన ఇతిహాసాలు, దేవాలయాల చుట్టూ ఈ కథ సాగనుంది. దీపక్ మిశ్రా, అరుణభ్ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

